జాతీయ వార్త వార్త
తెలుగు దిన పత్రిక

జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

విధుల నిర్వహణలో..

నిర్లక్ష్యం తగదు

-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- పైపులైన్ కనెక్షన్లపై ఎమినిటి సెక్రటరీస్, మున్సిపల్ అధికారులతో సమీక్ష

శ్రీకాకుళం, మార్చి 14(వార్త): శ్రీకాకుళంలో జరుగుతున్న డ్రైనేజ్, మంచినీటి పైపులైన్ పనులపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం క్యాంపింగ్ కార్యాలయంలో వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ అధికారులు, అనిటరీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వార్డుల్లో ఎంతవరకు పనులు జరిగాయని రిపోర్టు రూపంగా చూపించాలని సంబంధిత ఎమినిటి సెక్రటరీలను ప్రశ్నించారు. వారి సమాధానాలతో సంతృప్తి చెందని కలెక్టర్ సంబంధిత అధికారుల ఉద్దేశించి ప్రజారోగ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాల్సిన వారు ఎందుకు విఫలమవుతున్నారని, ఎవరు చేయాల్సిన పనులు వారు సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత వహించాలని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిర్వహణలో వైఫల్యాలతోనే..

మంచినీటి సరఫరా వ్యవస్థలో లోపాలు, పైపులైన్ల కనెక్షన్లు,పారిశుద్ధ్య నిర్వహణలో వైఫల్యాలు కనిపిస్తున్నాయని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడం వల్లే దయీయీయా వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పనులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నగరంలో ప్రజల సౌకర్యాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, పైపులైన్ పనులు సకాలంలో పూర్తి చేయాలని, లీకేజీలు, మురుగునీటి కాలువల పూడికతీత పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. తన సమావేశంలో ఎం.హెచ్.ఓ. డా.సుధీర్, అసిస్టెంట్ కమిషనర్ కేవుకుమార్, డి.ఇఇ. రవిశర్మ, ఎ.తేజ, సత్య నారాయణ, సందీప్, రాజేష్, ఎ.ఇ. మంగమ్మ, ఎమినిటి సెక్రటరీస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్..

విజయవంతం

-11,602 కేసులు రాజీకి గుర్తింపు

-10000కు పైగా కేసులు పరిష్కారమయ్యే అవకాశం

-50కు పైగా బీమా కేసుల రాజీ

-జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు

శ్రీకాకుళం, మార్చి 14(వార్త): జిల్లాలో విస్తృత స్థాయి పెర్మనెంట్ మధ్య జాతీయ లోక్ అదాలత్ శనివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. ఈ అదాలత్‌లో 11,602 కేసులు రాజీకి తగ్గట్టుగా గుర్తించామన్నారు. ఇందులో పరిష్కరించిన పైగా కేసులు పరిష్కారమ పుతాయన్నారు. జిల్లా మొత్తం మీద 20 బెంచ్‌లు ఏర్పాటు చేయగా, జిల్లా కేంద్రంలో 4 బెంచ్ లు ఏర్పాటు చేశామన్నారు. సివిల్, క్రిమినల్ కంపౌండబుల్ కేసులతో పాటు ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లోని కేసులు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ లోక్ అదాలత్‌తో సమయం, ధనం వృధా కాకుండా ఉంటుందని చెప్పారు. సివిల్ కేసులు రాజీ అయితే మొదట చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామన్నారు. గత డిసెంబరులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 6,454 కేసులు పరిష్కారం అయ్యాయని చెప్పారు.

దూర ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశా మని తెలిపారు. 50కు పైగా బీమా కేసులు రాజీ చేశామన్నారు. ఎన్నో ఎళ్లుగా పెండింగ్‌లో ఉన్న మోటార్ యాక్సిడెంట్ బీమా కేసులు రాజీ చేసి కక్షిదారులకి రూ.37.50 లక్షల చెక్కును జడ్జీ. కక్షిదారులకి అందజేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో కక్షిదారులకు భోజన ఏర్పాట్లు చేశారు.

రేపటి నుంచి

పదో తరగతి పరీక్షలు

-అన్ని ఏర్పాట్లు పూర్తి

-జిల్లాలో 145 కేంద్రాలు

- డీఈవో ఎ.రవిబాబు

శ్రీకాకుళం, మార్చి 14(వార్త): ఈనెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే 10వ తరగతి పరీక్షల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిబాబు తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ పరీక్షలను 145 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి 28,598 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ వివిధ శాఖలకు తగు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ మైనలాలు 30 నిమిషములు ఇచ్చినప్పటికీ విద్యార్థులు వారి తల్లి దండ్రులు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా హాజరయ్యే విధంగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ వారు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారని, పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురూకూడదని, అటువంటివి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎటువంటి బుక్స్, స్టిప్పులు తీసుకురూకూడదని తెలి యజేశారు. ఈ పరీక్షలకు సంబంధించి 145 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటు అధికారు లను నియమించినట్లు తెలిపారు. ఏదు సిటింగ్ స్క్వాడులను ఏర్పాటు చేశామన్నారు.

ఓ.పెన్ విద్యార్థులకు రెండు సిట్టింగ్ స్క్వాడులను నియమించినట్లు తెలిపారు. 8 కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగు తాయని. సమాచేశంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ జి.చంద్ర భూషణ్ పాల్గొన్నారు.

నెరవేరిన ఉద్దానం ఆశల ఉదయం

-చారిత్రాత్మక కిడ్నీ మార్పిడి ఫలప్రదం

-పలాస చరిత్రలో సువర్ణాధ్యాయం

-కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిలువుటద్దం

- ఎమ్మెల్యే శిరీష

పలాస, మార్చి 14 (వార్త): అది దశాబ్దాల తాపం నుంచి ఉద్దానం గడ్డకు విముక్తి లభించిన క్షణం. కన్నీళ్లతో తడ్సుగా మారిన ఆ నేల, ఒక అరేబిడ్ చూపిన ప్రేమతో పస్సీరుగా మారిన తరుణం. తన కళ్లకుబే 'కిడ్నీ భూతం' రూపంలో మృత్యువు తన ప్రజలను కబళిస్తుండే, ఆ వేదనను తన గుండెల్లో నింపిన పలాస ఎమ్మెల్యే గౌరు శిరీష, ఒక నాయకురాలిగా కాదు, ఒక తల్లిగా స్పందించారు. ఆమె నిబద్ధతకు పరమపెట్టి, బాధ్యతను ఆయుధంగా మలిచి, అసాధ్యమనుకున్న చరిత్రను సుసాధ్యం చేసి చూపించారు. ఇది కేవలం ఒక శస్త్రచికిత్స కాదు, తన వారి ప్రాణాల కోసం ఆమె పడిన తపనకు, వారిపై ఆమె కున్న అంతులేని ఆప్యాయతకు సజీవ సాక్ష్యం. నాయకురాలు అంటే అందరూ నిలవే అమ్మ అని, మాట ఇస్తే ప్రాణం పెట్టే నేస్తమని ఆమె నిరూపించిన వేళ ఇది.

విజయవంతమైన శస్త్రచికిత్స

గర్భం దాల్చిన తర్వాత తీవ్ర సమస్యలతో రెండు కిడ్నీలు విఫలమైన 28 ఏళ్ల మహిళకు ఈ శస్త్రచికిత్స నిర్వహించారు. గత మూడు నెలలుగా డయాలిసిస్‌పై ఆధారపడిన ఆమెకు, ఆమె తండ్రే కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన క్లిష్టమైన శస్త్రచికిత్స, మూడు గంటల పాటు కొనసాగి విజయవంతంగా ముగిసింది. కిమ్స్ హాస్పిటల్ మెంటర్‌గా వ్యవహరించగా, ప్రముఖ భ్రూన్‌స్టాంట్ సర్జన్ డాక్టర్ ఉమా మహేశ్వరరావు నేతృత్వంలోని బృందం, స్థానిక నెఫ్రాలజిస్టులు డాక్టర్ శరత్ జోత్స్న, డాక్టర్ రాకేష్, డాక్టర్ శ్రీధామతి తో కలుపుకొని సుసాధ్యం చేశారు. ప్రస్తుతం రాత, గ్రహీత ఇద్దరూ ఐసీయూలో క్షేమంగా ఉన్నారని, మార్చిన చేసిన కిడ్నీ వెంటనే పనిచేయడం ప్రారంభించిందని వైద్యులు తెలిపారు.

ప్రభుత్వ సంకల్పం, ఎమ్మెల్యే కృషి ఫలించాయి

ఈ చారిత్రాత్మక విజయంపై ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ "ఈ రోజు నాకెంతో భావోద్వేగంగా, గర్వంగా ఉంది, ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు, ఎన్నో ఎళ్లుగా నిరాశలో ఉన్న ఉద్దానం ప్రజలకు మా ప్రభుత్వం ఇచ్చిన భరోసా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2018 తిత్లీ తుఫాన్ సమయంలో పలాసలోనే ఉండి ఈ ప్రాంతానికి ఒక కిడ్నీ హాస్పిటల్ అవసరాన్ని గుర్తించి సంకల్పించారు. ఆ సంకల్పబలం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏళ్ల క్రితం ఈ సమస్యపై గళమెత్తిన ఆవేదన, నేడు ఈ అద్భుత రూపంలో సాకారమయ్యాయి నా న్నారు. "గత ప్రభుత్వం ఎన్నికలకు ఆరు నెలల ముందు కేవలం భవనాన్ని నిర్మించి, పాత డయాలిసిస్ మిషన్లను మార్చి చేతులు దులిపేసుకుంది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రూ.12 కోట్లు కేటాయించి, జిల్లా కలెక్టర్ సహకారంతో సీఎస్ఆర్ నిధులు, ఐటీఎల్ వంటి సంస్థల ద్వారా మరో 10 కొత్త డయాలిసిస్ యూనిట్లను సమకూర్చి, జార్జియా ఇన్‌స్టిట్యూట్ వంటి సంస్థలతో పరిశోధనకు క్రీతారం చుట్టి ఈ ఆసుపత్రికి జీవం పోసించడ్డారు. ఒక పేద కుటుంబానికి చెందిన ఒక యువకుడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా కిడ్నీ మార్పిడి చేసి చూపించాం. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధి." అని స్పష్టం చేశారు. ఈ విజయం మెనక ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అహర్నిశలు శ్రమించిన వైద్య బృందానికి, నిధులు, అనుమతులు ...నిమిషాల్లో సమకూర్చిన జిల్లా కలెక్టర్ కి, హాస్పిటల్ పురోగతిని పర్యవేక్షించిన రహ రాజుకి, ప్రతి అవసరాన్ని గుర్తుకిస్తూ ఆసుపత్రిని కంటికి రెప్పలా చూసుకుంటున్న సిబ్బందికి ఉద్దానం ప్రజల తరపున శిరస్సు వంచి నమస్కరిస్తున్నామన్నారు. ఈ రోజుతో ఉద్దానం ప్రజలు నాపై, మా ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నందుకు ఒక ప్రజాప్రతినిధిగా నేనెప్పుడో ఆనందాన్ని పొందుతున్నానన్నారు. ఇకపై మన ప్రజలు డయాలిసిస్ కోసమో, కిడ్నీ మార్పిడి కోసమో విశాఖపట్నం, విజయవాడ వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రపంచస్థాయి వైద్యం మన పలాసలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ విజయం ఉద్దానం ప్రజలకు గొప్ప భరోసాను ఇచ్చిందని సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

శ్రీముఖలింగేశ్వర క్షేత్రాన్ని..

అభివృద్ధి చేయండి

-మంత్రి దుర్గేష్‌ని కోరిన ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్

-స్వాగత ద్వారాలు, యాత్రికుల వసతిగృహ మరమ్మతులకు హామీ

జలుమూరు, మార్చి 14(వార్త): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, చారిత్ర సదు పాయాలు కల్పించాలని రాష్ట్ర పౌరాణిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాయుడుగారి రాజశేఖర్ కోరారు. శనివారం ఆయన అమరావతిలో మంత్రిని మర్యాదపూర్వ కంగా కలిశారు.

ఈ సందర్భంగా క్షేత్రానికి రెండు వైపుల సాగత ద్వారాలు తక్ష ణమే నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు. సాగత ద్వారాల నిర్మాణానికి పరిక్ష క్రితం నిధులు కేటాయించిన పునిలీ పనులు ప్రారంభం కాకపోవడంతో యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో నిర్మించిన యాత్రికుల వసతి సముదా యాన్ని మరమ్మతులు చేసి వినియోగించాలంటే తీసు కురావాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ సమస్యను సానుకూలంగా పరిశీలించి సాగత ద్వారాల నిర్మాణం చేపట్టడంతో పాటు యాత్రికుల వసతి గృహం మరమ్మతులకు కూడా చేయిస్తామని హామీ ఇచ్చారు.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలపై విస్తృత సోదాలు

-ఆపరేషన్ వజ్రప్రహార్‌లో

మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

శ్రీకాకుళం,మార్చి 14(వార్త): జిల్లాలో గంజాయి మరియు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ ఇ.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా శనివారం ఉదయం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా ఆముదాలవలసలో రైల్వే స్టేషన్, మెట్టవలస, నరసన్నపేటలో హార్బర్ కాలనీ, వెలమ వీధి, సొంపేటలో బిరుసువాడ వీధులు, పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. అదనపు ఎస్పీ పి. శ్రీనివాస రావు స్వయంగా పర్యవేక్షణ చేస్తూ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులు, వాహనాలపై తనిఖీలు నిర్వహించారు.

సోదాల సమయంలో డ్రగ్స్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ (ప్రతిజ్ఞ" నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో మాదక ద్రవ్యాలపై జిల్లా టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని, ఈ తరహా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ – 1972కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు.

ఈ ఆపరేషన్‌లో సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బృందాలు పాల్గొని ముందుగా గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 650 ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో పార్కు చేసిన వాహనాలను పరిశీలించి, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు తనిఖీ చేసి 456 వాహనాల పత్రాలు తనిఖీ చేయగా, పత్రాలు సరిగా లేని 58 వాహనాలను సీజ్ చేశారు. 980 మందిని తనిఖీ చేసి, పాత నేరస్థులు, అనుమానా స్పద వ్యక్తులను గుర్తించి వివరాల సేకర్యారు. ఆమ దాబాలను, మెట్టవలస ప్రాంతంలోని ఓ ఇంట్లో అమ్మేయకు సిద్ధంగా ఉంచిన 16 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది భారీగా పాల్గొన్నారు.

నేడు ప్రాథమిక స్థాయి అక్షరాస్యతా పరీక్ష

శ్రీకాకుళం, మార్చి 14 (ఎన్ఎ): పదోవంతు విద్యార్థుల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్ష ను అందరి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1,13,102 మంది అభ్యాసకులకు అన్ని మండల, మున్సిపాలిటీ పరిధిలో గల గ్రామ, వార్డు లలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, అనుకూలమైన ప్రదేశాలలోని 1462 పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్ష కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు, వెలుగు వి ఓ ఎ లు, జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఇన్చార్జిలేట్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే ప్రత్యా పత్రాల మూల్యాంకనం కూడా నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్షర ఆంధ్ర ఎపీఓ నందు అభ్యాసకులు పొందిన మార్కులను గ్రామ, వార్డు సంక్షేమ సహాయకులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్ష కు అక్షర ఆంధ్ర ఎల్లార్ కార్యక్రమంలో నమోదైన 1,13,102 మంది అభ్యాసకులు హాజరై జిల్లాలో తత్ తంతం అక్షరాస్యత సాధించాలని కోరారు. పరీక్షకు అభ్యాసకులో హాజరయ్యే విధంగా చాలంలోన్ను, టీచర్లు, వెలుగు, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందికి కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా కోరారు. పిడి డ్వామా, పి డి ఆర్ డి ఎ, పిడి మెప్మా, పిడి ఐటిడిఎ, జడ్పీ సీఈఓ, గ్రామ, వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల గ్రామ, మండల మున్సిపల్ స్థాయి అధికారుల సహాయ సహకారంతో ప్రాథమిక స్థాయి అక్షరాస్యత పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా హెచ్‌పీవీ టీకా

- ఎమ్మెల్యే గౌతు శిరీష

-కాశీబుగ్గ జడ్పీ హైస్కూల్‌లో అవగాహన

పలాస, మార్చి 14 (ఎన్ఎ): ఆడపిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు నాది భరోసా అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పలాస నియోజకవర్గంలోని బాలికల ఆరోగ్య పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యమని, వారి బంగారు భవిష్యత్తుకు ఆరోగ్యమే పునాది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 13–14 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలందరికీ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి తాను ప్రత్యేక పాత్ర తీసుకున్నట్లు తెలిపారు. "మన ఆడపిల్ల ఆరోగ్యం మనందరి సామూహిక బాధ్యత. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి," అని ఆమె పిలుపునిచ్చారు. క్యాన్సర్‌పై పోరాటంలో కీలక ముందడుగని, భారతీయ మహిళల్లో సర్వసాధారణంగా కనిపించే సర్విక్స్, బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సినేషన్ ఒక కీలక ముందడుగు. ముఖ్యంగా, హెచ్‌పీవీ అనే వైరస్ గర్భాశయంలో కణాల అసాధారణత పెరుగుదలకు కారణమై క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ వైరస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి "గార్డసిల్" (గార్డసిల్ 4– వాలెంట్) వ్యాక్సిన్ 95% సామర్థ్యంతో పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమైనదని, భారత ప్రభుత్వం కూడా దీనికి ఆమోదం తెలిపిందని వారు పేర్కొన్నారు. రూ.10,000 విలువైన వ్యాక్సిన్ ఉచితం. బహిరంగ మార్కెట్‌లో ఈ వ్యాక్సిన్ ఒక్కో డోసు ధర సుమారు రూ.10,000 వరకు ఉంటుంది. అంతేకాకుండా, పలాస, శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులలో కూడా ఇది సులభంగా లభ్యం కాదు. ఇంకలి విలువైన, ముఖ్యమైన వ్యాక్సిన్‌ను గౌతు శిరీష దారపత్తా ప్రభుత్వం ఇప్పుడు ప్రతి గ్రామంలోని అర్హులైన బాలికలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్ సి) ద్వారా ఉచితంగా అందిస్తోంది. "ఆడపిల్లల ఆరోగ్యంపై పెట్టే పెట్టుబడి మన కుటుంబానికి, సమాజానికి మనం ఇచ్చే గొప్ప ఆస్తి. ఈ వ్యాక్సిన్ కేవలం గర్భాశయ క్యాన్సర్‌ను మాత్రమే కాకుండా, భవిష్యత్తులో తలెత్తే ఇతర ఇన్ఫెక్షన్ల నుండి కూడా రక్షణ కల్పిస్తుంది. తల్లిగా, ఒక ప్రజా ప్రతినిధిగా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను," అని శిరీష మీడియా తెలిపారు. ఈ కార్యక్రమం కింద, ఆశా వర్కర్లు మరియు ఎఎన్ఎమ్‌లు ప్రతి ఇంటికీ వెళ్లి సమాచారం అందించి, బాలికలను సమీప పీహెచ్‌సీకి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేశారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత అరగంట పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి, ఎటువంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకున్న తర్వాతే ఇంటికి పంపిస్తారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు, ప్రయాణాలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ కూడా తప్పనిసరి అయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ తమ పరిధిలోకి వచ్చే అవకాశాన్ని వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీ సెల్ ప్రధాన కార్యదర్శి లొదగల కామేశ్వరరావు, వైద్య సిబ్బంది, పలువురు ముఖ్య నాయకులు, విద్యార్థినీ తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోసంగిపురంలో ఘనంగా దానప్ప మహోత్సవం

పలాస, మార్చి 14 (ఎన్ఎ): కోసంగిపురంలో మాదేశ్వరకొండపా 70 గ్రామాల ప్రజలు తమ కార్యక్రమానికి విచ్చేసి తమ దేవతకు భక్తిశ్రద్ధలతో తమ కోరికలను తీర్చాలని వేడుకుంటారు. దీనిలో భాగంగా ఆశేష జనం శనివారం శ్రీశైలక్షేత్రంలో దానప్పతల్లి మహోత్సవం నిర్వహించారు. నిర్వహించారు. గ్రామం 2 వ వార్డులో దానప్ప తల్లి సంబర మహోత్సవ కార్యక్రమంలో 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కింతల శివయ్య మాస్టర్, కింతల రామన్నాయుడు, సాయిమాన చంద్రమౌళి, రాంబాబు, శోభనేబాబు, సంతోష్, అఖిల్, నిఖిల్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బస్టాప్ వద్ద బస్సులు ఆపాలని నిరసన

సారవకోట, మార్చి 14(ఎన్ఎ): అలురులో బస్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయాలని గ్రామస్థులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని సచివాలయం వీధి సమీపంలో ఉన్న బస్సు స్టాప్ వద్ద గతంలో ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు ఆగేవని గ్రామస్థులు తెలిపారు.కొద్ది రోజులుగా ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు స్టాప్ వద్ద బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నారని వారు పేర్కొన్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి బస్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిపూలో చేశారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

సరవణపేట, మార్చి 14(ఎన్ఎ): సరవణపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సాధారణంగా భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించే సంప్రదాయం ఉన్నప్పటికీ వంటగ్యాస్ కొరత కారణంగా ప్రసాదం పంపిణీ చేయలేకపోయామని ఆలయ అర్చకులు సాయి కృష్ణమాచార్యులు తెలిపారు. దీంతో ఆలయానికి వచ్చిన భక్తులు నిరాశతో వెనుదిరిగారు. ఆలయంలో ప్రసాద వితరణ కొనసాగేందుకు వంటగ్యాస్ సరఫరా చేయాలని భక్తులు సంబంధిత అధికారులను కోరుకున్నారు.

శిథిలావస్థలో విద్యుత్ శాఖ కార్యాలయం

-భవనం మరమ్మతులు చేయాలని ఉద్యోగుల విజ్ఞప్తి

సారవకోట, మార్చి 14(ఎన్ఎ): సారవకోటలోని విద్యుత్ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంటుండంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం పైకప్పు పిచ్చులూడుతూ ప్రమాదకరంగా మారిందని ఉద్యోగులు తెలిపారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో శ్లాబ్ నుంచి నీరు చిమ్ము కార్యాలయంలోకి చేరుతున్నదని పేర్కొన్నారు. దీంతో కార్యాలయంలోని ముఖ్యమైన ఫైల్స్, కంప్యూటర్లు తడిసిపోతున్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం పరిస్థితి దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఉద్యోగులు కోరుతున్నారు.

హెచ్‌జే దొర మృతి బాధాకరం

- ధర్మాన కృష్ణదాస్

సరవణపేట, మార్చి 14(ఎన్ఎ): ఉమ్మడి రాష్ట్రంలో మాజీ డీజీపీగా పనిచేసి త్రీవ్రల అభివృద్ధికి కూడా పాటుపడిన కృష్ణ చేసిన హెచ్‌జే దొర మృతి పట్ల మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం సరవణపేటలోని వైస్రీ కార్యాలయంలో విదురల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎలిరిక్ ఆసోసియేషన్ అధ్యక్షుడిగా హెచ్‌జే దొర పనిచేసిన సమయంలో తాను ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంతో పాటు జిల్లాలో కూడా ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన మరణం క్రీడా రంగానికి తీరని లోటని ధర్మాన కృష్ణదాస్ ఆవేదన వ్యక్తం చేశారు.



'రామసాగరం'పై తమ్ముళ్ల విబేధాలు!

-శంకుస్థాపనకు ముఖం చాటేసిన ఓ వర్గం

-శిలాఫలకంపై పేరు వేయలేదని శివాజీ గ్రైప్రాజు

-అసంతృప్తిగా ఎమ్మెల్యే అశోక్ భూమి పూజ

సోంపేట మార్చి 14(ఎన్ఎ) : సోంపేటలోని రామచెగారం చెరువు అభివృద్ధి ప్రాజెక్టుకు శనివారం చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమం సాగరం సాక్షిగా తమ్ముళ్లు మధ్య విభేదాలకు వేదికగా మారింది. ఎంతో కాలంగా విభేదాలకు నిలయమైన సోంపేట పట్టణ తెలుగుదేశం పార్టీలో తాజాగా విభేదాలు మళ్లీ దర్శనీయంగా మయ్యాయి. సుమారు 50 లక్షల రూపాయల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రామసాగరం సుందరంగా తీర్చిదిద్ది అందమైన మొక్కలతోను పార్కుతోను చిన్న పిల్లల పార్కుతోను ఆహ్లాదంగా తీర్చిదిద్దాలన్న అభివృద్ధి కార్యక్రమానికి తమ్ముళ్ల మధ్య తలో అభిప్రాయం నెలకొనడంతో కార్యక్రమం కాస్త అసంతృప్తిగా సాగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బెందాళ అశోక్ హాజరైన్నప్పటికీ పట్టణ టీడీపీ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం, ఇంకేతి కార్యక్రమానికి ఆహ్వానించన్నప్పటికీ మాజీ మంత్రి గౌతు శ్యాను సుందర శిదాజీ శిలాఫలకంపై పేరు వేయలేదన్న కారణంగా గ్రైప్రాజు కాదంతతో ఈ కార్యక్రమం అసంతృప్తి దారితీసి ఇన్సంగా జరిగింది. శ్రీకాయ వీధికి సమీపంలో గల రామ సాగరం చెరువు దేవాదాయ శాఖ అధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి చెరువు అభివృద్ధి విషయంలో సంబంధిత శాఖ అధికారులకు గానీ ఆదే శాఖకు సోంపేటలో నైర్యక్తగా ఉంది.

వ్యవసాయన్న టిడిపి నేత ఆనందకు గాని సర్లిన సమాచారం అన్నా కుంటా ఓవర్గం పెత్తనం చెలాయించరు ఇరు వర్గాల మధ్య విభేదాలకు కారణమని తెలుస్తోంది. ప్రతి విషయంలోనూ ఇరు వర్గాల మధ్య నెల కొన్న భేధాభిప్రాయాలు ఎమ్మెల్యే అశోక్‌కు తలనొప్పిగా మారుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి చిన్న విషయం పైన సోంపేటలో ఉన్న గౌతు శివాజీకి అటు కనిపి లో ఉన్న ఎమ్మెల్యే అశోక్ కు ఇరువైపుల నుంచి ఫిర్యాదులు కొనసాగుతూనే ఉన్నాయనడంలో సందేహం లేదు. స్థానిక ఎన్నికల దగ్గరపడుతున్న వేళ మేజర్ పంచాయతీలో నెలకొన్న టిడిపి విభేదాలు ముసుగులు మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇవి ఎలా ఉంగాగ విభేదాలు అస్తిత్వత నడుమ రామసాగరం అభివృద్ధి ప్రాజెక్టు పనులు ఏ విధంగా ముందుకు సాగుతాయో వేచి చూడాల్సి ఉంది.

పశు యాజమాన్యంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

మందస, మార్చి 14(ఎన్ఎ): పశు యాజమాన్యంలో ఆధునిక పద్ధతులు పాటించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. సిద్దిగాం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సీహెచ్‌వి.సత్యప్రకాష్, ఎడీఎంఓ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మట్ట రవిశృష్ణ హాజరయ్యారు. పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వాహణ అధికారి సత్యప్రకాష్ మాట్లాడుతూ లేగదూడల పోషణ, వాటికి సంక్రమించే వ్యాధుల పట్ల ఇచ్చితమైన అవగాహన పాడి రైతులందరికి ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆదుదూడల పథకాన్ని పాడిరైతులందరూ వినియోగించుకోవాలన్నారు. ప్రతీ ఒక్క పాడి రైతు పశువైద్యుల సూచనలు, సలహాలు పాటించాలని ఆయన అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మట్ట రవిశృష్ణ పశు పోషణ లాభసాటిగా సాగడానికి పాటించవలసిన మేర్గన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బాచన దుర్గేధన మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, ప్రభుత్వం అమలుచేస్తున్న పథకమే, పశు గ్రసెల సాగు వంటి పథకాలను పాడిరైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం లేగదూడల ప్రదర్శన పోటీలో గెలుపొందిన యజమానులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల, పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి, సిద్దిగాం సర్పంచ్ గున్న రమణమూర్తి, మిల్లెట్ అంబులెటరీ డాక్టర్ తిపాన్, మందస పీఏసీఎస్ అధ్యక్షుడు తమిరి భాస్కరరావు, ముంజేటి చంద్రశేఖర్, మంగళపాత్రో, పశు సంవర్ధకశాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మందస, మార్చి 14(ఎన్ఎ): సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలాస ఎంఎల్ఎ గౌతు శిరీష అన్నారు. బాలిగాం పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కూట మి పాలి ఎంతో అదరాభిమానాలు చూసి, విజయిస్తి ప్రజలు అందజేశారు నా బాలిగాంలో రూ.17లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, బాలిగాం జంక్షన్ పాతరోడ్లులో రూ.11లక్షల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బాణాసంగా కాల్చి, పందగ వాతావరణం జరిపారు. కార్యక్రమంలో బాచన దుర్గేధన, సాలిన మాధవరావు, దాసిని తాతారావు, తమిరియా భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, బమ్మిడి కర్రయ్య రట్టి చిలగాణా, దుంకురు తిరుపతి, కొనాల తులసీరావు, అడ్డి తుర్రనరావు, జోగన తుర్రనరావు, సవర చంద్రశేఖర్ తరిశర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'రామసాగరం'పై తమ్ముళ్ల విబేధాలు!

-శంకుస్థాపనకు ముఖం చాటేసిన ఓ వర్గం

-శిలాఫలకంపై పేరు వేయలేదని శివాజీ గ్రైప్రాజు

-అసంతృప్తిగా ఎమ్మెల్యే అశోక్ భూమి పూజ

సోంపేట మార్చి 14(ఎన్ఎ) : సోంపేటలోని రామచెగారం చెరువు అభివృద్ధి ప్రాజెక్టుకు శనివారం చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమం సాగరం సాక్షిగా తమ్ముళ్లు మధ్య విభేదాలకు వేదికగా మారింది. ఎంతో కాలంగా విభేదాలకు నిలయమైన సోంపేట పట్టణ తెలుగుదేశం పార్టీలో తాజాగా విభేదాలు మళ్లీ దర్శనీయంగా మయ్యాయి. సుమారు 50 లక్షల రూపాయల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రామసాగరం సుందరంగా తీర్చిదిద్ది అందమైన మొక్కలతోను పార్కుతోను చిన్న పిల్లల పార్కుతోను ఆహ్లాదంగా తీర్చిదిద్దాలన్న అభివృద్ధి కార్యక్రమానికి తమ్ముళ్ల మధ్య తలో అభిప్రాయం నెలకొనడంతో కార్యక్రమం కాస్త అసంతృప్తిగా సాగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బెందాళ అశోక్ హాజరైన్నప్పటికీ పట్టణ టీడీపీ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం, ఇంకేతి కార్యక్రమానికి ఆహ్వానించన్నప్పటికీ మాజీ మంత్రి గౌతు శ్యాను సుందర శిదాజీ శిలాఫలకంపై పేరు వేయలేదన్న కారణంగా గ్రైప్రాజు కాదంతతో ఈ కార్యక్రమం అసంతృప్తి దారితీసి ఇన్సంగా జరిగింది. శ్రీకయ వీధికి సమీపంలో గల రామ సాగరం చెరువు దేవాదాయ శాఖ అధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి చెరువు అభివృద్ధి విషయంలో సంబంధిత శాఖ అధికారులకు గానీ ఆదే శాఖకు సోంపేటలో నైర్యక్తగా ఉంది.

వ్యవసాయన్న టిడిపి నేత ఆనందకు గాని సర్లిన సమాచారం అన్నా కుంటా ఓవర్గం పెత్తనం చెలాయించరు ఇరు వర్గాల మధ్య విభేదాలకు కారణమని తెలుస్తోంది. ప్రతి విషయంలోనూ ఇరు వర్గాల మధ్య నెల కొన్న భేధాభిప్రాయాలు ఎమ్మెల్యే అశోక్‌కు తలనొప్పిగా మారుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి చిన్న విషయం పైన సోంపేటలో ఉన్న గౌతు శివాజీకి అటు కనిపి లో ఉన్న ఎమ్మెల్యే అశోక్ కు ఇరువైపుల నుంచి ఫిర్యాదులు కొనసాగుతూనే ఉన్నాయనడంలో సందేహం లేదు. స్థానిక ఎన్నికల దగ్గరపడుతున్న వేళ మేజర్ పంచాయతీలో నెలకొన్న టిడిపి విభేదాలు ముసుగులు మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇవి ఎలా ఉంగాగ విభేదాలు అస్తిత్వత నడుమ రామసాగరం అభివృద్ధి ప్రాజెక్టు పనులు ఏ విధంగా ముందుకు సాగుతాయో వేచి చూడాల్సి ఉంది.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

- ఎనిమిది మంది అరెస్టు - రూ.18,190 స్వాధీనం

సరవణపేట, మార్చి 14(ఎన్ఎ): జీనంకి సమీపంలోని మామిడి తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి. అశోక్ బాబు తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.18,190 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. జీనంకి సమీపంలో పేకాట జరుగుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలసి దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అనంతరం వ్యక్తిగత పూచీకత్తులపై వారిని విడుదల చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నరసన్నపేటలో పౌర సరఫరాల శాఖ దాడులు

- డొమెస్టిక్ సిలిండర్లు, రేషన్ బియ్యం స్వాధీనం



సరవణపేట, మార్చి 14(ఎన్ఎ): సరవన్నపేట మండల కేంద్రంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సూర్యప్రకాశ్ తమ సిబ్బందితో కలిసి శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన ఈ దాడుల్లో భాగంగా పలు హోటళ్లు, దాబాల్లో తనిఖీలు చేపట్టి అరు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, సుమారు 200 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం హోటళ్లు, దాబాల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వినియోగించరాదని హెచ్చరించారు. నిబంధనలు తుంగలొప్పి కలిన వర్తలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సీఎస్‌డీటీలు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ

- ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

సరవణపేట, మార్చి 14(ఎన్ఎ): సరవన్నపేట పట్టణంలోని ఇందిరానగర్‌లో శనివారం ఉదయం పోలీసులు మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. (డ్రగ్స్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ, మాదక ద్రవ్యాల రవాణాకు దూరంగా ఉంటామని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అలాగే (డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను కుటుంబ సభ్యులు, స్నేహితులకు తెలియజేస్తామని కూడా ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ శ్రీనివాస్, నాలుగు మండలాల ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

ప్రగతికే ప్రజలు ఓట్లు వేయాలి

-నోటుకు ఓటు వేయవద్దు

-అధ్యాపకుడు కంచరాన మోహన్ బాబు

మందస, మార్చి 14(జాతీ): ప్రగతికే ప్రజలు ఓట్లు వేయాలని, నోటుకు ఓటు వేయవద్దని అధ్యాపకుడు కంచరాన మోహన్ బాబు(బాబ్జీ సార్) కోరారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తోందన్నారు. ప్రజలు చిన్నక్షణతో ఆలోచించాలన్నారు. రాజకీయాల్లో ఓటుకు నోటు అనే అప్రజాస్వామిక సంప్రదాయానికి స్వస్తి పలకాలని హితవు పలికారు. గ్రామాల ప్రగతి కోసం ఓటరుగా భాగస్వామిని చేసే, సరికొత్త ప్రయోగానికి కంచరాన మోహన్ బాబు శ్రీకారం చుట్టారన్నారు. ఇటీవల విడుదల చేసిన అభివృద్ధి మేనిఫెస్టో ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యి, ప్రజల్లో చర్చకు దారి తీస్తోందన్నారు. ఓటును అమ్ముకోవడం అంటే ప్రభ్యుత్వ హక్కును కోల్పోవడమేనన్నారు. అందుకే డబ్బులు తీసుకోకుండా, మన ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఓటరు తన శక్తి మేరకు వినూత్న ఇన్నొవేషన్ తమిషాన పాలన కోసం డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. తనలాంటి యువకులకు ప్రోత్సాహక కల్పిస్తే.. అన్ని రాజకీయ పార్టీల అందరందరలతో, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేసి, రూపిస్తామన్నారు. డిజిటల్ విలేజ్, రైతు సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందివ్వడానికి అవకాశం లభించిందన్నారు. ఓటు అమ్మకానికి కాదు. మన ఊరి సమ్మకానికి సమ్మకం కావాలన్నారు.

నారీశక్తితో..మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన

-జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం, మార్చి 14(జాతీ): శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "నారీ శక్తి" కార్యక్రమంలో భాగంగా మహిళలు మరియు పిల్లల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గ్రామాల్లో పోలీసు అధికారులు మహిళలు, విద్యార్థులకు చట్టపరమైన హక్కులు, భద్రత చర్యలు, జాగ్రత్తల గురించి వివరించారు.మహిళలపై జరుగుతున్న వేధింపులు, గృహ హింస, సామాజిక మాధ్యమం ద్వారా జరిగే మోసాలు, సైబర్ నేరాలు వంటి అంశా లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే విద్యార్థుల రక్షణ కోసం "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" వంటి విషయాలపై పిల్లలు మరియు తల్లిదండ్రులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబ సమస్యలను వివరించారు. మత్తు పదార్థాలు మరియు రెడు వ్యస నాలు వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, "డ్రగ్స్‌కు నో చెప్పాలి" అని పిలుపునిచ్చారు.మహిళలు ఎటువంటి సమస్యలు భయపడకుండా పోలీసులను సంప్ర దించాలని, శక్తి యాప్, డయల్ 112 ఎదుర్కొన్నప్పటికీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు బాగా రాయండి

-పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు

శ్రీకాకుళం, మార్చి 14(జాతీ): ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ సుమిత్ దినకర్ పుండ్కర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. పరీక్ష విద్యా ప్రస్థానంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనవని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై క్రమశిక్షణతో చదివి, మంచి మార్కులు సాధించి జిల్లాకు గర్వకారణం నిలవాలని అని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది, కేంద్రాల వద్ద మందిచీట్, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉంటాలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులు గడువు సమయాని కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

మంచి వ్యక్తిని కోల్పోయాం

పలాస, మార్చి 14 (జాతీ): హెచ్‌జే దొర మృతితో ఓ మంచి వ్యక్తిని కోల్పోయామని మాజీ ఎమ్మెల్యే దువ్వాడ నాగావళి బాధాకరంగా అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ పోలీస్ డైరెక్టర్ జనరల్ హెచ్ జే దొర మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే దువ్వాడ నాగావళి, మాజీ కళింగ జార్జిరేవెంద్ర డైరెక్టర్ కృష్ణమూర్తి నాయుడు తీవ్రవిగ్రాంతి వ్యక్తపరిచారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢమైన సానుభూతి తెలియజేశారు. ఆ భగవంతుడు కుటుంబానికి మన దైర్యం నేకూర్చాలని ప్రార్థించారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

పలాస, మార్చి 14 (జాతీ): భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శ్రీకాకుళం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు అధ్యక్షతన పెద్దసానా గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఓబీసీ నాయకులు మాట్లాడుతూ అతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో ఎంతో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. ఆమె జీవితం నేటి తరానికి అర్థమైగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం నాయుకులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె జయంతిని స్మరించుకుంటూ గ్రామంలోని కుమ్మర కుల పెద్దలకు దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాన రవి బాబ్జి, ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జ్ సనపల రామకృష్ణ, తఱఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిపల్లి రాజేష్, ఉపాధ్యక్షులు పేరూరి శ్రీనివాస్, కార్యదర్శి బాబ్జీపేట పాలకృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ దుంపల పద్మ, సోదరి కాళీ ప్రసాద్, కొండల జగన్నాథం మండలం అధ్యక్షులు జగ్గారి రాంజీ, జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్ టి ఐ కన్సీనర్ కిర్రి త్రిరామ్మూర్తి, గ్రామ సర్పంచ్ కోత శివరాం రాజు,ఆకులు ప్రకాష్, ఓబిసి బాబూరావు, తెలుగుదేశం నాయుకులు సామయంతి మురళి మోహన్ దొర, చెల్లాపి విజయ్,లచ కుమార్, మినోర్,పాత్రో నాయుకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితమైన ఉత్పత్తులే వినియోగించాలి



పలాస, మార్చి 14(జాతీ): సురక్షితమైన ఉత్పత్తుల వినియోగం వినియోగదారులకు అత్యవశ్యాన్నిచ్చి, కలిగిస్తుందని వ్రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాన్వయ వైస్ చైర్మన్ ఎల్.వెంకటచలం అన్నారు. అదివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విలేకరులతో మాటాడారు. ఈ సందర్భంగా ఎల్ వెంకటాచలం మాటాడుతూ వినియోగదారులు అర్థాన్నారికి, ప్రాణాలకు హాని కలిగించే ఉత్పత్తులను విక్రయించకుండా ప్రభుత్వాలు, సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ మద్యపుల, గడువు తీరిన ఆహార పదార్థాలు, తక్కువ నాణ్యత గల మద్యపుల వల్ల వినియోగ దారులు నష్టపోతున్నారని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ముందు మద్యపుల నాణ్యత, గడువు తేదీ, ధర వంటి వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 15వ జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులు వినియోగ దారుల క్లబ్బుల ద్వారా సురక్షిత ఉత్పత్తులు, వాటి యొక్క గుర్తులు పట్ల అవగాహన పొందిన వియాయాలు సమాజానికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

రాజీయే రాజమార్గం

పలాస, మార్చి 14 (జాతీ): రాజీయే రాజమార్గమని, పరిష్కరించ తగ్గ కేసులను రాజీ చేసుకుని కేసుల నుంచి ఉపశమనం పొందవచ్చునని పలాస మండల న్యాయ సేవా సంఘము అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో జాతీయ లోక్ అదాలతను నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ పరిష్కరించ తగ్గ కేసులను రాజీ చేసుకుని కేసుల నుండి ఉపశమనం పొందవచ్చునని తెలియజేశారు. సివిల్ -15, క్రిమినల్ రాజీ -44, ఎక్జిక్ కేసులు 23, మనీఆర్డి -2, గృహహింస -01, ప్రీ లిటిగేట్ బ్యాంక్ కేసులు 08, సీసీ అవార్డు రుసుము కేసులు -70, ప్రీ కేసులు 834 పరిష్కరించగా మొత్తం - 1016 రాజీ చేశారు. ఇందులు గాను రాజీ పడిన నగదు సుమారు రూ.1,34,30,000, ఎక్జిక్ కేసులలో రూ.1,52,028, అపరాధ రుసుము వసూల చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీసీ రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు విజేతలో పట్నాయక్, సెక్రటరీ కాళిదాస, జాయింట్ సెక్రెటరీ జువిఎస్. అనిల్ రాజు, వాకాడ రవి, సీనియర్ న్యాయవాదులు తాండ్ర మురళి, విశ్వేశ్వరరావు, ఎడిపీ పింటి వెంకట్రావు, శ్యామసుందర్‌రావు, సిహెచ్ శ్రీనివాసరావు, హెచ్ సుధాకాణి, ప్రభాకరి, దేవరాజు, చిట్టిబాబు, లోక్ అదాలత్ మెంబర్స్ గా పి ఎల్ నారాయణ, చంద్రశేఖర రావు వ్యవహరించారు. కాంబిట్టగ, పబ్లుకొత్తూరు సీలబ్రి వై రావుకృష్ణ, తిరుపతి రావు, ఎక్జిక్ సీబి మల్లికార్జున రావు, ఎఎసిబి గోపురావు, సూపర్డెంట్ కె కృష్ణ, కోర్ట్ సిబ్బంది పెద్ద ఎత్తున పోలీసులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజానికి జనసేనతో కలిసి రండి

పలాస, మార్చి 14 (జాతీ): సమాజం మార్పు కోసం, మెరుగైన సమాజం కోసం జనసేన పార్టీతో కలిసి రావాలని పలాస జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ దుర్గారావు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలాస నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ దుర్గారావు నియోజకవర్గ కేంద్రం కాశీబుగ్గ బస్ స్టాండ్ వద్ద పార్టీ జెండాను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా దుర్గారావు మాట్లాడుతూ 150 క్రియాశీల సభ్యులతో ప్రారంభమైన పార్టీ ప్రస్తానం నేడు 20 లక్షలకు చేరుకోవడం శుభపరిణామ మని కొనియాడారు. సమాజంలో మంచి మార్పు తీసుకు రావడం కోసం జనసేన పార్టీతో కలిసి ముందడుగు వెయ్యండిని ప్రజలను కోరారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమం సమన్యయంతో వెళుతూ ప్రజలకు సంబంధించిన మంచి పనులు చేస్తున్నారని తెలిపారు. పట్టి ప్రగతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకత తో ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా రహదారులు అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ప్రగతిలో వర్షంలో నడిపిస్తూ ప్రజలకు అండగా పవన్ కల్యాణ్ నిలుస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పాండా, జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కర్ రావు, మండల అధ్యక్షుడు కొట్టు, గోపాల రావు, దువ్వాడ పంతో కృష్ణ చౌదరి, దీనా పాత్రో, జనసేన పార్టీ ఇంచార్జ్ నందిగాం ధర్మారావు, శంకు శ్రీకాంత్, తుంగా, దేవరాజు, సర్పవరపు ప్రదీప్, కేదర్నాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పూర్ణచంద్రరావు, ఉదయ కిరణ్, కీలు సునీల్ వర్మ, చింతా మాధవరావు, పైలా నాగార్జున, తారక్, చిరంజీవులు, తాత రావు, పమ్మరవెల్లి అనిల్ కుమార్, తిలుపల సందీప్, జుత్తు భూషణ్, రిక్షి వడ్డీ, కొమర ఈశ్వర్,ముగా వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన 'జల్‌జీవన్' : శాంతి

కొత్తూరు, మార్చి 14 (జాతీ): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రస్తుత ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్తుల సమయంలోనూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా పనులు పూర్తి చేయడం దుస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఉద్దానం మండలిలో ప్రాజెక్టుకు అనుసంధానంగా పాతపట్నం నియోజకవర్గంలోని 337 గ్రామాలకు సురక్షిత నీరు అందించేందుకు జగనన్న రూ. 265 కోట్లను మంజూరు చేశారని, టెండర్లు కూడా పూర్తయిన ఆ పనులను కూటమి ప్రభుత్వం అటకెక్కించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్తుల సమయంలోనూ జగనన్న ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చిందని, కానీ నేడు కూటమి పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రజలు కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైన ఈ ప్రభుత్వం, కనీసం ప్రజలకు ప్రాథమిక అవసరమైన తాగునీటినైనా అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం మానుకుని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

-నరసన్నపేటలో పోలీసుల తనిఖీలు

నరసన్నపేట, మార్చి 14(జాతీ): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసన్నపేటలో నిర్వహించిన వజ్ర ప్రహార్ కార్యక్రమంలో ఎటువంటి పత్రాలు లేని 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. శనివారం నరసన్నపేట హర్మీ కాలనీలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. కనిపీల సందర్భంగా పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం జిల్లాను గంజాయి రహిత ప్రాంతంగా తీర్చివేయడం అని పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో డీఎస్పీ లక్ష్మణరావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 476 కేసుల పరిష్కారం

-రూ.31.58 లక్షల జరిమానా వసూలు

నరసన్నపేట, మార్చి 14(జాతీ): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 476 కేసులను పరిష్కరించినట్లు నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వాణి తెలిపారు. శనివారం నరసన్నపేట న్యాయస్థానంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పెనాల్టీల రూపంలో రూ.31,58,238 వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం

నరసన్నపేట, మార్చి 14(జాతీ): నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారిణి గ్రాన్నాయిని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటి పన్నులు ఇంకా చెల్లించని గృహ, దుకాణ యజమానులు తక్షణమే పన్నులు చెల్లించాలని ఆమె సూచించారు. ఈ నెల 22వ తేదీ వరకు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి పన్నులు వసూలు చేస్తారని పేర్కొన్నారు. అలాగే పన్నులు చెల్లించలేనివి వారు నేరుగా పంచాయతీ కార్యాలయానికి వచ్చి కూడా చెల్లించవచ్చని తెలిపారు. గడువులోపు పన్నులు చెల్లించని వారిపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నరసన్నపేటలో ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం

నరసన్నపేట, మార్చి 14(జాతీ): నరసన్నపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గాంధీనగర్ 1వ లైన్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, అభిమానుల పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బలగ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం కేవలం ఒక రాజకీయ పార్టీ ప్రారంభం మాత్రమే కాదని, సమాజంలో న్యాయం, సమానత్వం, పారదర్శకత కోసం ప్రారంభమైన ప్రజా ఉద్యమం అని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్థాపించిన ఈ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటే శక్తిగా ఎదిగిందని తెలిపారు. నిజాయితీ, ధైర్యం, త్యాగం, సేవాభావం అనే విలువలతో ప్రజా రాజకీయాలకు కొత్త దిశను చూపించిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని నాయకులు కొనియాడారు. యువతలో కొత్త ఆశలను నింపుతూ సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో జనసేన పార్టీ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.



జగన్ ఆశయం.. ఉద్దానానికి వరం

సోంపేట, మార్చి 14(వార్త): వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జైయస్ జగన్ ఎంతో సదాశయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి పలాసలో నిర్మించిన ఉద్దానం కిడ్నీ ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజలకు వరంగా మారింది స్థానిక వైద్యాన్ని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎంఎస్ డాక్టర్ నిమ్మనదొర కార్యాలయంలో ఎంఎస్ జీతో పాటు వైద్యాన్ని సీనియర్ నేతలు తడక జోగారావు పాడుగు కామేష్ శిలగాన భాస్వరరావు, బతకల మోహన్ రావు తదితరులు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. ఇన్నిన మాట ప్రకారం ఒక తీవ్ర సమస్యతో బాధపడుతున్న ఉద్దానం ప్రాంతానికి బాగుగా నివారాలన్న ఉన్నత ఆశయంతో ప్రభుత్వం అర్థరుద్రంలో ఏర్పాటు చేసిన కిడ్నీ ఆసుపత్రిలో ప్రస్తుతం బాధితులకి ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగే పరిస్థితులు కలగడం శుభ పరిణామం అని అన్నారు. 2024 నాటికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం ఆపరేషన్ థియేటర్ కు కావలసిన పరికరాలు డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది అందరిని నియమించి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని రూపొందించడం జైయస్ జగన్ దూర దృష్టికి నిదర్శనమని అన్నారు. అలాగే ప్రధానమైన పాలనలో పనిచేస్తున్న సమస్య పరిష్కారానికి సుమారు 700 కోట్ల రూపాయలు వెచ్చించి ఉద్దానం ప్రాంతానికి పారమెడికల్ టీమ్ వచ్చి పంళారా నది నుంచి ప్రత్యేక తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేసి పరిశుద్ధ జలాలను అందించిన ఘనత జైయస్ జగన్ కే దక్కుతుందని అన్నారు. ప్రజల కోసం ఎంతో నిబద్ధతగా పనిచేసిన ఘనత

వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు విశ్వనాథం బతకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

జలుమూరు, మార్చి 14(వార్త): పేద ప్రజల వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను సరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్జున శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జలుమూరు మండలం కరువంత గ్రామానికి చెందిన యర్ర సుందరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.23,980 చెక్కును ఆమె సుగ్గమ్మకి వెళ్లి అందజేశారు. అలాగే రాపిపాడు గ్రామానికి చెందిన నల్లి సింహాచలం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.41,048 చెక్కును కూడా స్వయంగా అందించారు. ఈ సందర్భంగా బగ్గు అర్జున మాట్లాడుతూ నిరుపేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజలను ఆదుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సీ అధ్యక్షుడు వేలమట రాజేంద్రనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, నీటి సంఘం అధ్యక్షుడు అత్తు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ లు టీడీజీ ప్రసాద్, బత్తల రాజు, ఎంపీటీసీ ప్రతినిధి గుండ రామకృష్ణ, గొల్లంగి సత్యనారాయణ, సంపతిరావు శ్రీధరులు, తంగర్లా రాజేంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

ఎల్ఎన్ పేట, మార్చి 14(వార్త): జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు కొరెకాన భవాని ఆధేశాల మేరకు మండల జనసేన నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ ఎన్ పేట జంక్షన్ లో కేక్ కట్ చేసి పబ్లరుపేటి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న రాజకీయ పక్షాలతో ఎర్రపడిన జనసేన అనేక రాజకీయ సామాజిక మార్పులకు కారణమైందన్నారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, రాష్ట్రాభివృద్ధిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు చేపుకోవడం మాకు చాలా ఆనందం ఉందన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం కేవలం ఒక రాజకీయ పార్టీ ప్రారంభం మాత్రమే కాదు, సమాజంలో న్యాయం, సమానత్వం, పారదర్శకత కోసం ప్రారంభమైన ప్రజా ఉద్యమం అని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్థాపించిన ఈ పార్టీ ప్రజల సమస్యలపై పోరాడే శక్తిగా ఎదిగిందని తెలిపారు. నిజాయితీ, ధైర్యం, త్యాగం, సేవాభావం అనే విలువలతో ప్రజా రాజకీయాలకు కొత్త దిశను చూపించిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని నాయకులు కొనియాడారు. యువతలో కొత్త ఆశలను నింపుతూ సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో జనసేన పార్టీ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిరమండలం ఎంపిపి డైరెక్టర్ పిరియా నాగేశ్వరమండల జనసేన అధ్యక్షులు కొల్ల రమేష్, రాంబాబు,ఎం మోహన్ రావు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యవారిపేట-శ్రీకూర్మం మధ్య కొత్త రోడ్డు

-దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే శంకర్

-ఐదు కిలోమీటర్ల దూరంలో సులభ రాకపోకలు...

-ప్రజలకు పెద్ద ఊరట

-త్వరలో తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే హామీ

శ్రీకాకుళం, మార్చి 14(వార్త): శ్రీకూర్మం పంచాయతీ పరిధిలో గార మండలానికి చెందిన అయ్యవారిపేట నుండి రాళ్లవానిపేట మీదుగా దల్లం చెరువు గట్టు దారి ద్వారా శ్రీకూర్మం వరకు కొత్త రహదారి ఏర్పాటుతో స్థానిక ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. దాదాపు ఐదు కిలోమీటర్ల పొడవున నిర్మితమైన ఈ మార్గం గ్రామాల మధ్య రాకపోకలను మరింత సులభతరం చేసింది.గతంలో అయ్యవారిపేట నుండి శ్రీకూర్మం చేరుకోవాలంటే ప్రజలు సుమారు 12 కిలోమీటర్లకు ప్రయాణించాల్సి వచ్చేది. అలాగే రాల్లవానిపేట నుండి శ్రీకూర్మం వెళ్లాలంటే దాదాపు 10 కిలోమీటర్లు చుట్టూ తిరగాల్సి ఉండేది. అయితే ప్రస్తుతం ఈ కొత్త దారితో కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ప్రజలు సులభంగా రాకపోకలు సాగించగలుగుతున్నారు.దాదాపు 50 నుంచి 70 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో కాలినడక దారి, నాటు బళ్ల దారి మాత్రమే ఉండేది స్థానికులు తెలిపారు. కాలక్రమేణా దట్టమైన బదులు చెట్లు, దొంకలు పెరిగిపోవడంతో ఆ మార్గం పూర్తిగా మూసుకుపోయింది. ఇదేచోట ఈ రహదారికి ఎంఎల్ఎల్ఇఎచ్ (పీ-ఎచ్-ఇఎల్) ద్వారా ఆసుపత్రి లభించగా, పనుల ప్రారంభించడంలో అటవ్వం కారణంతో ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే స్వంత నిధులతో యంత్రాలను పెర్పాటు చేసి రహదారి పనులు ప్రారంభించారు.దీంతో ప్రస్తుతం పందరంది కుటుంబాలు, చేలాట మంది ప్రజలు ఈ మార్గాన్ని ఉపయోగించుకుంటూ ప్రయాణ సౌకర్యాన్ని పొందుతున్నారు. ఈ రహదారి ఏర్పాటుతో పరిసర గ్రామాల మధ్య అనుసంధానం మెరుగుపడింది, ఇది దారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇలాంటి ప్రజాప్రయోజన పనులను ముందుకు తీసుకుపోవడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ రహదారిని వీలీ రోడ్డుగా, అంటే తారు రోడ్డుగా అభివృద్ధి చేసి ప్రజలకు మరింత సౌకర్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తారు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలాస జిల్లా సాధనతోనే సామాజిక అభివృద్ధి

ఉద్దానంలో పారిశ్రామిక-
వ్యవసాయ అభివృద్ధి ఎక్కడ?
-రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా ఇచ్చాపురం
-పలాస జీడి కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ఒక స్వప్నమేనా
- ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
-పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్(బాబా)

పలాస, మార్చి 14 (వార్త): రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ, అందులో శ్రీకాకుళం జిల్లాలో ఒక ప్రాంతమైన పలాస జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని, కూటమి ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసి, చివరి నిమిషంలో మొండి చెయ్యి చూపిన తీరుతో, పలాస ప్రాంత ప్రజల చిరకాల వాంఛపై నీళ్లు జల్లి, అన్యాయం చేసినట్లు అయిందని ప్రముఖ సామాజిక వేత్త, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్(బాబా) ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పలాసలో తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఒకప్పుడు ఒడిస్సా పాలకులు, తరువాత మదరాసు రాష్ట్ర పాలకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు నేటి విభజన ఆంధ్ర ప్రదేశ్ వరకు కూడ ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికీ, రాజ్యాంగం ప్రసాదించిన అభివృద్ధి ఫలాలు అందకుండా, కొన్ని దశాబ్దాలు పాటు ప్రాంతీయ అసమానతలకు, వెనుకబాటు తనానికి గురైన ప్రాంతాలలో శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతం ఒకటని దువ్వాడ శ్రీధర్ (బాబా) స్పష్టం చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం సరియైన సాగునీటి వనరులు లేకపోవడం కరువు రావడంతో, ఇక్కడి ప్రజాసీకం నాడు మయన్మార్ (బర్మా) దేశంలో గల రంగూన్ కు లక్షలాదిమంది పలాస పోయారని, తీతాని స్వాతంత్రం వచ్చాక కూడా నాటి పాలకుల నిర్లక్ష్యం వల్ల, స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక అండమాన్, ఖిలాయ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, అస్సాం మరి ప్రాంతాలకు కూడా ఉద్దానం ప్రజలు వలసలు పోయారని ఆయన గుర్తు చేశారు. ఉద్దానంలో ఏ పల్లెలో చూసిన పురుషుల కంటే మహిళలు, యువకుల కంటే వృద్ధులు ఎక్కువగా ఉంటారన్నారు. ఉమ్మడి రాష్ట్రం తో పాటు విభజన ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అత్యంత వెనుకబడిన ప్రాంతం శ్రీకాకుళం జిల్లాలో ఇన్నాపురం నియోజకవర్గం తోపాటు పలాసలో కొంత భాగం, పాస్పలల్ నియోజకవర్గంలో కొంత భాగం వెనుకబడి ఉన్నాయి. శ్రీకృష్ణ కమిషన్ రిపార్ట్ లో ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి గణాంకాలతో సహా అధికారులు నివరూపించారని, అయితే వెనుకబడిన ప్రాంతానికి అభివృద్ధి ప్యాకేజీ తోపాటు మరికొన్ని మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలు సక్రమంగా అమలు కాలేదన్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలో స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ, అప్పటినుంచి ఇప్పటివరకు వెనుకబాటుతనానికి, ప్రాంతీయ అసమానతలకు , పలసల, పేదరికం మరింత పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదన్నారు. ఒక ప్రాంత అభివృద్ధి స్థాయిని తెలియజేసే ప్రామాణికం కొలవామే మానవ అభివృద్ధి సూచిక మరియు పెరాత్మిక ప్రగతి, వ్యవసాయ రంగ అభివృద్ధి. ప్రజల జీవన ప్రమాణాలు తరిగర మానవ వనరుల గణాంకాలు మిశ్రమ సూచిక తోపాటు తలసరి ఆదాయం కూడా పరగణలోకి తీసుకోవలసి ఉంటుందని అయన వివరించారు. ఉత్తరాంధ్రలో గల గ్రేటర్ విశాఖ ప్రజల తలసరి ఆదాయానికి ఉద్దానం ప్రాంత ప్రజల తలసరి ఆదాయానికి చాలా తేడా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పలాస - కాశిబుగ్గ మున్సిపాలిటీ మినహా ఉద్దానంతో పాటు పాతపట్నం, టెక్కలి నియోజక వర్గాలలో అనేక మండలా లలో వ్యవసాయం, పారిశ్రామిక రంగా అభివృద్ధిలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని, పేదరిక రేఖ దిగువన నివసించే జనాభా ఇక్కడ ఎక్కువ అన్నారు. పట్టణీకరణలో వ్యత్యాసాలు, సామాజిక రంగ అభివృద్ధిలో వ్యత్యాసాలు, విపరుకు విద్యుత్ తలసరి వినియోగంలో కూడా చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఇంకా ఇప్పటికీ రూ. 100 నుంచి రూ.150 దినసరి ఆదాయంతో బతుకుతున్న ప్రజలు ఇక్కడ ఉన్నారు.పాతపట్నం నియోజకవర్గంలో పాటు పలాస నియోజకవర్గం లో కూడా నివాస యోగ్యమైన గృహ నదుపాయము లేక అనేకమంది గిరిజనులు, ఇతర పేదలు నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని ఆయన వేదనను వ్యక్తం చేశారు. వెనుకబడిన ఉద్దానం లో ప్రాంతీయ అసమానతలు,తక్కువ తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ లోపం,పేదరిక, నిరక్షరాస్యత మరియు మౌలిక వసతుపాయాల కొరత, ఆర్థిక వెనుకబాటుతనం లేకపోవేటు అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం గత ఏడున్నర దశాబ్దాలుగా పాలకులు పట్టించు కోకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి విడిపోయి మద్రాస్ రాష్ట్రం,ఆంధ్ర రాష్ట్రఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన గాని పాలకుల్లాల భారీ ప్రాతేజుల వైపు మొగ్గు చూపాయి తప్ప ఈ ప్రాంత ప్రత్యేకతలకు తగ్గట్టుగా నీటి ప్రాజెక్టులకు అభివృద్ధి చేయడంలో గాని, పారిశ్రామికీకరణ చేయడంలో గాని ప్రస్థ పెట్టలేదని ఆయన విమర్శించారు. సూలంగా వెన్నెలంటి శ్రీకాకుళం జిల్లాలో చివరగా ఉన్న ఉద్దానం వెనుకబాటుకు ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యతో పాటు అధికారులో ఉన్న తమ ప్రాంత అభివృద్ధికి కృషి చేయని స్థానిక ప్రజా ప్రతినిధుల స్వార్థ రాజకీయాలే కారణమన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చిన్న, సన్న కారు రైతులు ఎక్కువగా ఉన్నారని , మూడో పంతు మంది రైతులు రిండు హెక్టార్ల కంటే తక్కువ భూమి కలిగినవారే ఉండరంవట్టి. ఈ భూమి కమతాల సైజు కూడా క్రమంగా తగ్గుతుందని, అందుకు సన్న, చిన్న కారు రైతాంగం వ్యవసాయం చేసుకునేందుకు సాగునీటి లభ్యత కూడా చాలా తక్కువ అన్నారు. పంతొగాల, మహేంద్ర తయ,బహుదా వంటి నదుల నుంచి వర్షపు నీరు వృధాగా బంగాళాఖాతంలోకి పోతుందని, అందుకు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం లేకపోవడం వల్ల సాగునీటికొరకు, త్రాగునీరు లేక ఆటు రైతాంగం పెద్ద ఎత్తున సవ్యతిచాల్సి రావడంతో, వ్యవసాయం పై ఆధారపడ్డ అనుబంధ రంగాలకు చెందిన అనేక వర్గాల ప్రజలు ఉపాధి లేక వలసల పాలవడం పరిపాటిగా మారిందన్నారు. మరోవుక్క జిల్లాలో సహార సాగర చీర ప్రాంతం ఉన్నప్పటికీ, మత్స్యకారులు వేసిన వేలకు అనుమైన ఫిషింగ్ హార్బర్లు లేకపోవడం వల్ల ఈ వృత్తిపై ఆధార పడ్డ వృత్తిదారులు ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. ఇంకోవుక్క అభివృద్ధి పేరుతో ఈ ప్రాంత సహజ

వనరులు కొల్లగొట్టుకుపోతుంటే, మరో వుక్క ప్రజల తీవ్ర పేదరికంలోనికి నెట్టి వేయడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రక్షతి వనరులను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ, పర్యావరణాన్ని కాపాడుతూ, మత్స్యకారులకు ఉపాధి రక్షణ, ఫిషింగ్ హార్బర్లు, జెట్టీలు, కోల్డ్ స్టోరేజ్ లు వంటి మౌలిక వసతులు కల్పించాలని,అలాగే జీడి రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తిని పెంపుదల,పంటకు గిట్టుబాటు ధర, జీడి కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి పలాసలో ఏర్పాటు, రైతాంగ ప్రయోజనాల కోసం పంళారా నదుల నుంచి ఆర్థికంగా లాభదాయకమైన ఇన్నాపురం వరకు కొనసాగింపు, ఆర్థోర్ నిర్మాణం వంటి అంశాలపై పాలకుల దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాంతీయ అసమానతలు తొలగి సామాజిక అభివృద్ధి చెందాలంటే ఏకైక మార్గం పలాస జిల్లా కేంద్రం గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని దువ్వాడ శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకపోతే పిరమాల గున్నమ్మ వారపత్రం, గంమెత్స్య,గిడుగు, జ్ఞ్ శ్రీ, గురజాడ వంటి ఉత్తరాంధ్ర సాంస్కృతిక వీరుల దార్శనికత యువత పుణికి పుచ్చుకొని , శ్రీకాకుళం గిరిజన ఉద్యమం, సోంపేట పర్యావరణ పరరక్షణ ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు రూపు దిద్దక ముందే , కూటమి ప్రభుత్వం తక్షణం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలమేర పలాస జిల్లా ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఖురిగాం అభివృద్ధిలో విక్రమ్ం

కొత్తూరు, మార్చి 14(వార్త): రాజకీయాలు అంటే కేవలం పదవులు, సంపదను అని భావించే ఈ రోజుల్లో, తన ఊరి బాగు కోసం మరియు తనను నమ్ముకున్న ప్రజల కుటుంబాల ఉజ్జ్వల భవిష్యత్తు కోసం అవిశ్రాంతంగా కొత్తూరు మండల బిజేపీ ప్రెసిడెంట్ తేజాన విక్రమ్. పాతపట్నం నియోజకవర్గం,కొత్తూరు మండలం ఖురిగాం గ్రామానికి చెందిన ఈ యువ నేత, సార్థ్ర రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రజా సేవలో కనబడిన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా ఖురిగాం ఎస్సీ హాస్టల్ దుస్థితిని ఎవరూ స్పందించని సమయంలో విక్రమ్ ఒంటరి పోరాటం చేసి, మానవతే స్థితిలో ఉన్న హాస్టలను కాపాడటమే కాకుండా దాని అభివృద్ధికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి విజయం సాధించారు. నేడు ఆ హాస్టల్ మెరుగైన స్థితిలో ఉందంటే అది విక్రమ్ కృషేనని స్థానికులు కొనియాడుతున్నారు. అంతేకాకుండా, అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు మరియు పిల్లలు పడుతున్న ఇబ్బందులను గమనించి హెచ్చల్ పీడియా వేరికగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పిచ్చిమాక్కులతో నిండిపోయిన కేంద్రాలను శుభ్రం చేయించి, వాటిని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామంలో మందిరిని సమస్య, మసాదేవరపల్లి గ్రామంలో స్ట్రీట్ లైట్లు కొరత, డ్రైనేజ్ సమస్యలు మరియు చెరువుల అభివృద్ధి వంటి పెండింగ్‌లో ఉన్న పనులను ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా అడుగు అడుగులు వేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మరియు మండల నాయకులు తుంటి పరిష్కారానికి గారితో సన్నిహితంగా ఉన్నారు. గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు. సచివాలయం, తహసీల్దార్ కార్యాలయం, హౌసింగ్ లేదా కలెక్టర్ కార్యాలయం.. సమస్య ఏదైనా, ఎక్కడికి వెళ్లాలన్న

ప్రజలకు గుర్తొచ్చే మొదటి పేరు విక్రమ్. గ్రామ అభివృద్ధి కోసం విక్రమ్ పడుతున్న శ్రమను చూసి ఓర్వలేక కొందరు నిందలు వేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా "ప్రజలే నా బలం.. అభివృద్ధి నా లక్ష్యం" అని ఆయన ముందుకు సాగుతున్నారు. సొంత పనులు చూసుకునే నాయకుల మధ్య, ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే విక్రమ్ వంటి యువ నాయకులు రాజకీయాల్లో ఉండటం గ్రామానికి గర్వకారణమని ప్రజలు భావిస్తున్నారు. ఖురిగాం అలాగే మండలం అభివృద్ధి చెందాలంటే విక్రమ్ లాగే ఆయా గ్రామాలలో ఉన్న యువత ముందుకు రావాలని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

వైస్సార్సీపీ నాయకులు ప్రశ్నిస్తే స్పందిస్తారా?

ఇచ్చాపురం, మార్చి 14 (వార్త): ఇచ్చాపురం మండలం, బూర్జపాడు పంచాయతి పెద్దలక్ష్మీపురం గ్రామ రైతులు ఆందోళన లో పేతవు కలుడు అని మైనింగ్ సిపి నియోజకవర్గం సమన్వయకర్త సాది శ్యాంప్రసాద్ రెడ్డి. ఇచ్చాపురం ఎంపిపి బోర పుష్ప, రాష్ట్ర బి.సి విభాగం కార్యదర్శి నర్సు నరేంద్ర యాదవ్, రాష్ట్ర క్షత్రియన్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రతి అన్నేష్ , నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నర్సు ప్రేమ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసుర పరశురాం, ఉడుపురం సర్పంచ్ నర్సు పరమానాథ్, టి బరంపురం సర్పంచ్ కాంచి (వార్డ్ లతో కలసి ఇచ్చాపురం మైనింగ్ సిపి కార్యాలయం లో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ ప్రజల అందోళన మన్నిస్తూ ఇచ్చాపురం మైనింగ్ ప్రతిపాధి ఛ్యాంపం పెద్ద లక్ష్మీపురం సంరక్షించి వారి అందోళను గమనించి ఒడిస్సా పోర్ట్ నిర్మాణ ఎజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ సోమనాథ్ తో శ్యాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి సమ్మతితోనే ఎటువంటి పనులైనా చేపట్టాలని కచ్చితం గా తెలిపారు మరియు మానుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కుంటారని హెచ్చరించి ఆ గ్రామ ప్రజలకు డైర్యం కల్పించిన సంగతి ప్రజలకు విదితమే. ఈ సేవర్యులో ఇచ్చాపురం మండల రెవెన్యూ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం సి.ఐ ఇతర అధికారులు ఇచ్చాపురం మండల తెలుగుదేశం పార్టీ అనుకూల ప్రతినిధుల సమక్షంలో గ్రామసభ నిర్వహించి మీ గ్రామ భూములకు ఎటువంటి నష్టం చాటిల్లదని, ఎవరి భూములు కూడా పోవడం జరగదని చెప్పడం బాధ్యతా రాహిత్యమని అన్నారు. గత 2 నెలలుగా అందోళన చేసుతున్న గ్రామస్థులకు అధికారులు ఎందుకు సాంత్వన కలిగించలేదు. వైసిపి ప్రతినిధులు పెద్దలక్ష్మీపురం సంరక్షించిన తరువాత మాత్రమే ఎందుకు స్పందించారు. అధికారికంగా అధికారులు నిర్వహించిన గ్రామసభలో తెలుగుదేశం ప్రతినిధులు ఎలా సభ్యులు కాగలరో చెప్పాలి. ఒడిషా వాడిజ్ రచాలా జెనా గంజాం జిల్లా పికటి సమితి, సర్పంచ్ సుబిషాన మాఝిధారులతో ప్రతిపాదికి ఒరేయ్ రూ 21500 కోట్లతో రాష్ట్రంలో నే అతిపెద్దగా నిలుస్తుందని,ఒడేయ్ కోసం ఇచ్చపేకిన పేల ఎకరాల ఉప్పుగట్టు భూములను సేకరించినట్లు. టిఆంధ్రప్రదేశ్ పరిధిలో ఇంకా 1700 ఎకరాలు ఓడేయ్ నిర్మాణంలో వినియోగానికి చర్యలు తీసుకుంటామని, నిర్మాణాలు అమరుపైన ప్రభావిత సర్పీ పూర్తయిన, సంతోషక నివేదిక లభించిందని త్వరలో పిఐజీ సిద్ధం చేసి పనుల ప్రారంభిస్తామని జెనా విలేకరుల సమావేశంలో చెప్పారు. ఒకవేళ ఆర్.ఐ.టి.ఎన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ భూభాగంలో బెంచరీ బెంచ్ మార్క్స్ కోసం స్టోన్ మేసనప్పుడు మీకు తెలియజేసి వుండే ప్రజలకు ఎందుకు చెప్పలేదు? ఈ పత్రికా సమావేశంలో పద్మిన తేజ,సప్పు వంశీ, సాది జయరాం, కొయ్య గోపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే బగ్గు

పోలాకి, మార్చి 14(వార్త): పోలాకి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసాధ్య సమావేశానికి సరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్నికల సమయంలో పలు పార్టీల మధ్య పోటీ సహజమని, అయితే ఎవరు గెలిచినా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని పనిచేయాలని అన్నారు. మేమే కాలం సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా మూరన్న చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో రోడ్లు, నీటి కాల్వంకులు, పైపులైన్ల పరిశుభ్రత పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయించే చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు జాగనీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి రమ్మాన, కృష్ణ దైతన్య, ఎంపీపీ, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ కొర భాస్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

ఇచ్చాపురం మార్చి 14(వార్త): ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో దాసరి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, జనసేన వీర మహిళలు, జనసైనికులు అందరూ పేరుకొని అంగరంగ వైభవంగా జనసేన పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ చేసి అక్కడినుండి పేరుగా బస్టాండ్ కూడలికి చేరుకొని అక్కడ ఉన్న డాక్టర్ అంబేద్కర్ స్తూపం వద్దకు వెళ్లి పుష్పమాలలు వేసి నివాళులర్పించి కూడలిలో ఉన్న జనసేన జె